
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

JULY 2006

సంవత్సర చందా రూ. 50/-

సత్యవాణి ఇప్పుడు 'విస్సా' ఛానెల్ లో కూడ

ప్రతి గురువారం ఉదయం 7:00 గం॥

నుండి 7:30 గం॥ల వరకు చూడండి.

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న

సత్యవాణి టి.వి. కార్యక్రమములను

| | | |
|---|---|---|
| ప్రతి మంగళవారం | : | ఉదయం 6:30 గం॥లకు 'మా' టి.వి. లోను |
| ప్రతి గురువారం | : | 'విస్సా' ఛానల్ లో ఉదయం 7:00 గం॥లకు |
| ప్రతి శనివారం | : | ఉదయం 6:30 గం॥లకు 'తేజ' ఛానల్ లోను చూడండి |
| ప్రసంగీకులు | : | బ్రదర్. జాషువా గూటం<br>బ్రదర్. లక్కీ గూటం |

సత్యసువార్తను వినండి !!

మీ బంధు మిత్రులకు విన్పించండి !!

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 26 | జూలై 2006 | సంచిక 12


## సంఘము యొక్క పునాది

నేటి మానవులు ఆధ్యాత్మిక షయాల్లో ఒక నమూనాను నుసరింపవలెనని, ఆ నమూనా క్రొత్త బంధనయే యని గత సంచికలో నము నేర్చుకొని యున్నాము. మనకు మూనాగా ఈయబడిన క్రొత్త బంధనలో సంఘమును గూర్చిన మూనాను ఈరోజు వెదుకుదము.

ఏదయిన ఒక ఆధ్యాత్మిక సంస్థ రయున్నదంటే దానిని స్థాపించిన ాడెవడో యొకడున్నాడని మన మెరుగుదుము. అట్లే సంఘము అనే సంస్థ కూడా. బైబిలు ఒక సంఘమును గూర్చి బోధించుచున్నదని యెవరు కాదనరు. సంఘము అనుపదము 'ఎక్లీషియా' అను గ్రీకు పదము నుండి వచ్చినది. ఎక్లీషియా అనగా పిలువబడినవారు అని యర్థము. గనుక సంఘము పిలువబడిన సంస్థయై యున్నది. సంఘము అను పదము క్రొత్త నిబంధనలో మొట్టమొదట మత్తయి 16:18లో కన్పడుచున్నది. అక్కడే

యేసను, "ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు" అని చెప్పెను.

గనుక క్రీస్తే సంఘమును స్థాపించినవాడని దైవనమూనాలో మనకు కన్పడుచున్నది. అందువలన ఏ సంఘ మయినను సరే క్రీస్తుచే స్థాపించబడలేని యెడల అది బైబిలులో కన్పించే సంఘము కాదని గ్రహించు కొనగలము. ఏ సంఘమ యినను 8వ హెన్రీ చక్రవర్తిచే గాని, మార్టిన్ లూథర్ జాన్ కేల్విన్ వెస్లీ, జోసఫ్ స్మిత్, దేవదాసు భక్తసింగ్ వగయిరాలచేగాని స్థాపించబడిన యెడల అది క్రీస్తు సంఘము ఎట్లు కాగలదు ? అవి మానవ సంస్థలే సుమా !

అనేకులు బాప్తిస్మమిచ్చు యోహాను ఒక సంఘమును స్థాపించెనను కొనుచున్నారు. గాని యోహాను అట్టిపని చేయలేదు. "నా సంఘమును నేను కట్టుదును" అని యేసు మత్తయి 16:18లో చెప్పుసరికే యోహాను మృతి బొందెను. మత్తయి 14:10లో మనము యోహాను మృతిబొందిన విధానాన్ని గూర్చి చదువగలము. బాప్తిస్మమిచ్చు యోహాను ఒక గొప్ప పురుషుడు. ప్రభువు మార్గమును సరాళము చేయుటకు అతడు పంపబడెను. ఆపనిని అతడు నిర్వర్తించెను. యేసుక్రీస్తు హెచ్చింప బడవలెను, నేను తగ్గింపబడవలెను అని అతడు బోధించెను, గాని అతడు ఒక సంఘమును స్థాపించలేదు.

క్రొత్త నిబంధనలో మనకు కన్పడు సంఘము క్రీస్తు సంఘము. అది కేథలిక్కులదిగాని, ప్రొట్టెస్టాంటులది గాని, యూదులదిగాని కాదు. అది ఒక డినామినేషన్ (అంటే క్రైస్తవ మత శాఖ కాదు. అది మతశాఖలతో మిళితమై యున్నదికాదు. అది ఒక భౌతిక ఆలయము కాదు. ఆ సంఘము క్రీస్తుది ఒక మానవునిదికాదు. ఏలయనగా "నా సంఘమును నేను కట్టుదును" అని క్రీస్తు చెప్పెను. ఆ సంఘమును ఆయన కట్టినట్లు బైబిలు బోధించుచున్నది గనుక ఆ సంఘము క్రీస్తు సంఘమే.

మరి అనేక సంఘములు మనము చూచుచున్నాము గదా వాటి సంగతి యేమి? అని మీరడుగ వచ్చును మానవ పారం పర్యాచారములను బ

స్థాపించబడిన సంస్థలను గూర్చి మత్తయి 16:13లో యేసు ఇట్లనుచున్నారు: "పరలోకమందున్న నాతండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును." నీవున్న సంఘమును స్థాపించినవాడు యేసు క్రీస్తు కాని యెడల అది పెల్లగింపబడక ముందే త్వరపడవలెనని కోరుచున్నాను.

ప్రతి సంస్థయు కూడ దాని పునాదిని బట్టియే బలముగా యుండునని మనందరము ఎరిగినదే. సంఘము యొక్క బలమంతయును దాని పునాదిపైనే ఆధారపడి యున్నది. సంఘము యొక్క నమూనాను మనము క్రొత్త నిబంధనలో వెదుకుచూ దాని పునాది యెవరో తెలిసికొందము. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పెను గదా, మరి ఆ బండ యేమిటి ? లేక ఆ బండ యెవరు ? యేసు ఆ మాట పలుకక ముందే పేతురు 'నీవు సజీవుడవయిన దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని యేసును గూర్చి ఒప్పుకొనెను (మత్తయి 16:16). ఆ మాటపై యేసు "ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువ నేరవు అని చెప్పెను."

అనేకులు ఆ బండ పేతురు యని అనుకొందురు. గాని పేతురు అనగా రాయి అని అర్థము. రాయి ఒక బండ కాదు. అయితే 'యేసుక్రీస్తు దేవుని కుమారుడు' అనేగొప్ప సత్యమే ఆ బండయై యున్నది. 1 కొరింధి 10:4లో 'ఆ బండ క్రీస్తే' అని వ్రాయబడి యున్నది. క్రీస్తు సంఘమునకు క్రీస్తే పునాదియని సూచించే మరికొన్ని వచనములను చూద్దాం: "వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే" అని 1 కొరింధి 3:11 చెప్పుచున్నది. 'క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు" అని ఎఫెసీ 2:20లో పౌలు వ్రాసెను.

యేసుక్రీస్తు దేవుని కుమారుడు అనే గొప్ప సత్యము ఇప్పటికింకను నిలిచి యున్నది. అది నిత్యము నిలుచును. అందువల్లనే ఆగొప్ప సత్యముపై యేసు తన సంఘమును కట్టుదును పాతాళ

లోక ద్వారములు దాని యెదుట, అనగా ఆయన సంఘము యెదుట నిలువ నేరవు అని చెప్పెను.

క్రొత్త నిబంధన సంఘము ఎక్కడ స్థాపించబడెను ? దైవ నమూనాలో మనము వెదికిన యెడల అది యెరుషలేములో స్థాపించబడెనని యెహోవా దేవుడు ముందుగనే తన ప్రవక్తల ద్వారా తెలియజేసెను. యెషయా 2:2-3లో ఇట్లు ప్రవచింపబడెను: "అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము, పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటే ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళును". ఈ ప్రవచనమును బట్టి యెహోవా మందిరము యెరూషలేమున స్థాపించబడుననియు, సమస్తజనులు దానిలోనికి వత్తురనియు, అది అంత్య దినములలో జరుగుననియు మనము గ్రహించుకొనగలము. దేవుని మందిరవే, జీవముగల దేవుని సంఘము అని 1 తిమోతి 3:15లో పౌలు వ్రాసెను. గనుక దేవుని సంఘము యెరుషలేములో స్థాపింపబడవలసి యుండెను. మీరు ఈ అంశమును ఇంకను తెలిసికొనుటకు మీకా 4:1,2; జెకర్యా 1:16ను కూడ దయచేసి చదువండి.

యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత, "యెరుషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడవలయును. నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తి పొందువరకు యెరూషలేములో నిలిచి యుండుడి" యని తన అపొస్తులు కాజ్ఞాపించెను (లూకా. 24:47) అయినను పరిశుద్ధాత్ముడు మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు అని యేసు వారికి చెప్పెను (అపొ.కా 1:8).

ఈ ప్రవచనములను బట్టి యేసు నామమున మారు మనస్సు, పాప క్షమాపణలు ప్రకటింపబడును, అ

యెరూషలేములో ఆరంభమగును. అపొస్తలులు తండ్రిచేత వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మను పొందువరకు వారు యెరుషలేములో కనిపెట్ట వలయును. పరిశుద్ధాత్ముడు వారి మీదికి రాగా వారు శక్తి నొందెదరు అని గ్రహించుకొనగలము. ఈ ప్రవచనము అంతయు అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో నెరవేరినట్లు మనము చూడగలము.

"పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు (అపొస్తలులు) అందరు ఒక చోట కూడి యుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొ.కా. 2:1-4). ఇక్కడ పరిశుద్ధాత్ముడు అపొస్తలులపై వచ్చినట్లును వారు శక్తినొందినట్లు, అది యెరుషలేములోనే జరిగినట్లును చూడగలుగుచున్నాము.

యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లునని యెషయా ప్రవచించెను. ఆ దినమున అక్కడకు కూడి వచ్చిన వేలకొలది ప్రజలకు యేసుక్రీస్తు సువార్తను పేతురు యెరుషలేములో ప్రకటించెను. యెరూషలేము మొదలుకొని మారుమనస్సు, పాపక్షమాపణ సమస్త జనములలో ప్రకటింపబడునని యేసు చెప్పెను. పెంతెకోస్తునాడు యెరూషలేములో పేతురు చేసిన సువార్త ప్రసంగమును వినినవారు రక్షణ పొందుటకు మేమేమి చేతుము ? అని యడిగినప్పుడు, పేతురు మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ.కా. 2:38) యని వారినాజ్ఞాపించెను. కాబట్టి అతని వాక్యము నంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి"

(అపొ.కా. 2:41). "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో, (అనగా సంఘముతో) చేర్చుచుండెను" (అపొ.కా.2:47). ఇట్టి విధముగా క్రీస్తు సంఘము యెరూషలేములో మొదటి శతాబ్దములో, అనగా 33వ సంవత్సరములో స్థాపించ బడెను.

సంఘమును గూర్చిన కొన్ని ప్రాముఖ్య సత్యములను దైవ నమూనా యగు బైబిలునుండి మనము ఇంతవరకు తెలిసికొన్నాము. క్రొత్త నిబంధన సంఘమును స్థాపించిన వాడు యేసుక్రీస్తు, దానికి పునాది యేసుక్రీస్తు, ముఖ్యమైన మూలరాయి కూడ యేసుక్రీస్తే అని గ్రహించాము. క్రీస్తు సంఘము యెరుషలేములో, పెంతెకోస్తను పండుగ దినమున, క్రీ॥శ॥ 33వ సంవత్సరములో స్థాపించబడెను. ఈ నమూనాతో నీవున్న సంఘము సరితూగుచున్నదా? అట్లయిన ధన్యుడవే. లేని యెడల క్రీస్తు సంఘమును గూర్చి నీవు జాప్యము చేయనవుసరము లేదు. నీవు యేసు ప్రభువును నమ్మి బాప్తిస్మము పొందిన యెడల తక్షణమే ఆయన నిన్ను, తన సంఘముతో చేర్చును.

సంఘమును గూర్చి మరికొన్ని సత్యములను దైవ నమూనాలో 2నుండి వచ్చే మా సంచికలలో తెలిసికొందము.

—జాషువా గూటం

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి
కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు
మాటి.వి.లోను మరియు ప్రతి గురువారం ఉదయం 7:00 గం॥లకు
'విస్సా' ఛానల్ లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30
గం॥లకు తేజ ఛానల్ లోను చూడండి.

## నేనే సత్యమును, జీవమును

యేసు నేనే సత్యమును అని బోధించెను. ఎవరు ఆయనను ఎరిగి యుండి విశ్వాసము కలిగి ఉన్నారో వారు సత్యములో ఉన్నవారే అనగా క్రీస్తులో ఉన్నవారే "మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమును గ్రహించి యున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్య జీవమునై యున్నాడు." (1యోహాను 5:20) కాబట్టి యేసు తనను నమ్మిన యూదులతో "నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును" (యోహాను 8 :31-33). "సత్యమందు వారిని ప్రతిష్టచేయుము, నీ వాక్యమే సత్యము". (యోహాను 17:17)

నీవు దేవుడవు గనుక నీమాట సత్యము (II సమూయేలు 7:28) కాబట్టి మన దేవుడు సత్యవంతుడై యున్న లాగున మనమును సత్యవంతులుగా ఉండాలి. అనగా మన మాట సత్యమైనదై యుండాలి మన జీవితం సత్యమైనదై యుండాలి అనగా క్రీస్తువలె ఉండాలి.

"నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటే నాకు ఎక్కువైన సంతోషము లేదు".(3యోహాను - 4వ) ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తు వలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము" (ఎఫెసీ 4:15). సత్యము చెప్పుచు క్రీస్తు వలె అన్ని విషయములలో అభివృద్ధి చెందాలంటే మనము ఖచ్చితముగా సత్యమను దట్టిని కట్టుకొనవలెను. (ఎఫెసీ 6:14) మనము సత్యమను దట్టిని కట్టుకున్నప్పుడు సత్యసంబంధమైన వారముగా ఉన్నాము అనగా సత్య సంబంధమైనవాడు క్రీస్తు వాడై యున్నాడు. అనగా ఆయన మాటకు లోబడే వారముగా ఉండాలి లేని ఎడల మనము ఆయన రాజ్యములోనికి

వారసులము కాలేము. "యేసు - నీవన్నట్టు నేను రాజునే సత్యమును గూర్చి సాక్షమిచ్చుటకు నేను పుట్టితిని, ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని, సత్యసంబంధియైన ప్రతివాడును నా మాట వినుననెను" (యోహాను 18:37-38). మనము క్రైస్తవులమని చెప్పుకునుచు సత్యములో లేనట్లయితే అనగా క్రీస్తులో (క్రీస్తు సంఘం) లో నేనట్లయితే మనము క్రీస్తు వారము కాము. కాబట్టి మనమును క్రీస్తువలె సత్యమార్గములో నడుచుకొనుచు అన్ని విషయములలో అభివృద్ధి చెందాలని దేవుని చిత్తమై యున్నది. "కృపయు సత్యమును యేసు క్రీస్తు ద్వారా కలిగెను" (యోహాను 1:17).

**నేనే జీవమును**

జీవము అను మాట సువార్త లోని ముఖ్య ఆధారమైన మాట అని చెప్పవచ్చును. జీవము అను మాట యోహాను సువార్తలో 36 సార్లు వాడబడినది. అదియు గాక క్రొత్త నిబంధనలో మిగతా వాటిలో 17 సార్లు కంటే ఎక్కువగా ఈ మాట వాడబడి యుండలేదు. క్రీస్తు కంటే ఎక్కువగా ఈ మాట వాడబడి యుండలేదు. క్రీస్తు జీవమై యుండి మనలను జీవము గల వారముగా చేయుటకు ఆయన ఈ లోకమునకు వచ్చియుండెను.

"సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు. ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. (యోహాను 1:2-4) "తండ్రి యేలాగు తనంతట తానే జీవము గలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతట తానే జీవము గలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను" (యోహాను 5:26). కాబట్టి ఎవరు ఆయన మాట విని ఆయన యందు విశ్వాసము కలిగియుంటారో వారికి జీవమార్గము ఆయన వాగ్దానం చేసియున్నారు.

"నా మాట విని నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు, వాడు తీర్పు లోనికి రాక మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

(యోహాను 5:24)

క్రీస్తు నందు విశ్వాసము ఉంచువాడు చనిపోయినను బ్రతుకును అని ఆయన వాగ్దానం చేసి యున్నాడు. అంతే కాదు గాని చనిపోయిన వారిని సహితము లేపుటతో ఆయనకు మరణము పై అధికారము ఉన్నదని దృఢపరచబడు చున్నది.

"అందుకు యేసు - పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు" (యోహాను 11:25-26)

జీవమును నేను అని చెప్పిన క్రీస్తు ఆయన చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన జీవము కలిగిన వాడని జీవింపజేయువాడని అర్థమగుచున్నది.

**ఆయన చేసిన (జీవింపజేసిన) కార్యములు**

1. యాయీరు కుమార్తెను బ్రతికించెను: యాయీరు కుమార్తె చనిపోయినపుడు. ఆ చిన్నదాని చెయిపట్టి తలితాకుమీ అని ఆమెతో చెప్పెను. ఆ మాటకు చిన్నదానా, లెమ్మని నీతో చెప్పుచున్నానని అర్థము. వెంటనే ఆ చిన్నది లేచి నడవసాగెను. ఆమె పండ్రెండు సంవత్సరముల ప్రాయము గలది. (మార్కు 5:35-43).

**2.నాయీను విధవరాలు కుమారుని బ్రతికించెను:-**

"యేసు నాయీనను ఊరు గవిని యొద్దకు వచ్చినప్పుడు విధవరాలు యొక్క కుమారుడు చనిపోయి మోసుకొనిపోబడుచుండెను. ప్రభువు ఆమెను చూచి ఆమె యందు కనికరపడి - ఏడవవద్దని ఆమెతో చెప్పి పాడెను ముట్టి చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నానగా ఆ చనిపోయినవాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను". (లూకా 7:11-17).

**3.లాజరును బ్రతికించెను:-** చనిపోయి నాలుగు దినములు అయిన తరువాత యేసు సమాధి దగ్గరకు వెళ్ళి లాజరూ, బయటకు రమ్మని బిగ్గరగా చెప్పగా చనిపోయినవాడు కాళ్ళు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను (యోహాను 11:17-45).

ఇట్టి సాక్షములే కాకుండా ఇంకా అనేకమైన సూచక క్రియలను చేసి ఆయన జీవము గల వాడని నిరూపించ బడియున్నది. ఇతర సూచన క్రియలు ఇక పొందుపరచవీలుపడదు గాని.

యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడినవి.

దేవుడు మనకు నిత్యజీవమును దయ చేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే. (I యోహాను 5:11-12). మన ప్రభువు జీవము గలవాడు గనుక మనమును జీవము గల వారముగా ఉండాలంటే ఆయనను అంగీకరించి ఆయన మార్గములో మరణము వరకు నమ్మకముగా జీవిస్తే ధైర్యముగా జీవమార్గము లోనికి అనగా పరలోక రాజ్యం లోనికి ప్రవేశించ గలము.

**ముగింపు:**

నేనే మార్గమును - సత్యమును జీవమును నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు.

నా యందున్న వారిని నేను పరలోకమునకు తీసికొని వెళ్ళెదను.

మన పౌర స్థితి పరలోక మందున్నది. అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొని యున్నాము - సమస్తమును తనకు లోపరచుకొన జాలిన శక్తిని బట్టి ఆయన మనదీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గల దానిగా మార్చును.

పరలోకము దేవుడు ఉండే స్థలము భూలోకము శాశ్వతముండేది కాదు. ఆనందకరమైనదికాదు. రక్షించ బడినవారికి పరలోకములో ప్రభువు స్థలమును సిద్ధపరచుచున్నారు. నశించినవారి కొరకు నరకము. దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలము వచ్చు చున్నది, ఆ కాలమున సమాధులో ఉన్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవపునరుత్థానము నకు కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటకి వచ్చెదరు.

పి. ప్రకాశం; హైదరాబాద్

# మానవ రక్షకుడు క్రీస్తు

మానవుల రక్షకుడు క్రీస్తు అనగానే అసలు మనిషికి రక్షకుడవసరమా యని వెంటనే మీరడగవచ్చు. చాలా మంది మానవాళికి రక్షకుడను భావాన్ని సులువుగా తిరస్కరిస్తుంటారు. అట్టి వారి మనోగతం మనకవగతం కాకపోయినా వారి వారి జీవన విధానమెట్టిదో గమనించగలం. క్రీస్తుపూర్వం దేవుని ప్రవక్తయైన యిర్మియా - యెహోవా, తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదుననుట కడు సమర్థనీయం (యిర్మియా 10:23). మానవుడు తనకు తానుగా తప్పిపోయినందున, అనగా పాపం వలన దేవుని నుండి వేరైనందున అతనికి రక్షణావసరత కలిగింది. ఒకడు త్రోవ తప్పి దారిమళ్ళుట, లేదా బిడ్డ తన తల్లిదండ్రులకు దూరమై వేరగు దీనికుదాహరణ. అనగా ఒకడు దేవుని నుండి తప్పిపోవుట, లేదా వేరుగుట పాపం. అదియే ఆ యిద్దరి మధ్య అడ్డు గోడగా నిలిచియున్నది.

మనిషి పాపంతో యీ లోకంలోనికి రాలేదుగాని, మంచి-చెడ్డలు తెలిసికొనే ప్రాయంలో అతడు దేవుని యెడల అవిధేయత చూపి పాపిగా మారినాడు. అపొస్తలుడైన యోహాను యీ విధంగా వ్రాసెను. పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును, ఆజ్ఞాతిక్రమమే పాపము (1 యోహాను 3:4). క్రీస్తు యిట్లు పలికెను: పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 8:34). పాప పర్యవసానమే మరణమని అపొస్తలుడైన పౌలు ఉవాచ- ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము (రోమా 6:23).

దేవుని నుండి వేరైన మానవుడు తనంతట తాను రక్షించుకోలేడు కావున అతని కొక రక్షకుడవసరమైనాడు. అది ఎవరై యుండాలి ? సాటి మనిషిదీ అదే

పరిస్థితి. అను నిత్యం సత్క్రియలు జరించు భక్తాగ్రేశువయినను ఎవనినీ రక్షింప సమర్థుడు కాడు. ఇక వేరే దారిలేక మళ్లీ మనం దేవుని యొద్దకు, అయన కుమారుడైన యేసు ('యేసు' అనగా రక్షకుడని అర్థం) నొద్దకును వెళ్ళక తప్పదు. పాపంలో పడిపోయిన మానవుని నిస్సహాయ స్థితిని తండ్రియైన దేవుడు కనుగొని జాలిపడినాడు. ధర్మశాస్త్రం గాని, అలాంటి మరో పద్ధతేదీ గాని యతని రక్షింప జాలదని ప్రత్యామ్నాయంగా తన కుమారునే త్యాగం చేయ నిశ్చయించినాడు. స్త్రీకి జన్మించుటకు అయనను లోకానికి పంపినాడు. తల్లి యగుటకు కన్య మరియ నెంచుకొని తన దూత ద్వారా - దావీదు కుమారువైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చు కొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది; ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువని ఆమెను పెండ్లికి ప్రధానం చేసికొన్న యోసేపుతో చెప్పెను (మత్తయి 1:21).

క్రీస్తు కన్య గర్భాన జన్మించి పాపరహితునిగా జీవించి లోక పాపాల కొరకు కఠినమైన మ్రానుపై సిలువ వేయబడెను. యోహాను తన మొదటి పత్రిక మూడో అధ్యాయం - ఐదో వచనంలో పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయన యందు పాపమేమియు లేదని పేర్కొనెను. మరియు పేతురు నిట్లు నుడివెను- క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడల యందు నడుచు కొనునట్లు మీకు మాదిరియుంచి పోయెను. ఆయన పాపము చేయలేదు, ఆయన నోట ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను. మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఆయన

పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి (I పేతురు 2:21-24). అపొస్తలుడైన పౌలిట్లు ప్రకటించెను - నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. (I కొరింధి 15:3). ఇంకను క్రీస్తును గూర్చి గలతీ 1:4 లోనిట్లు తెలిపెను - మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను.

మిత్రులారా, దేవునికి విరోధంగా మానవుడు పాపం చేసి ఆయన నుండి దూరమైనాడు. నిరీక్షణ కోల్పోయి తనకు తానుగా రక్షించుకోలేని దుస్థితిలోనున్న మానవుని రక్షించుటకు దేవుడు తన కృపాకనికరములను బట్టి తన అద్వితీయ కుమారుని భారమైన సిలువపై బలిగా చనిపోవుటకు పంపించగా ఆయన దానికంగీకరించినాడు. ఆహా, మనలను రక్షించబడడానికెంత గొప్ప మూల్యం చెల్లించవలసి వచ్చినదో గదా ! మన పక్షాన ఎంతగొప్ప ప్రేమ ప్రత్యక్షమైనదో గదా ! సాక్షాత్తు క్రీస్తు పలికిన మాటలివి - దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయననుగ్రహించెను. (యోహాను 3:16). నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము మీరొకని నొకడు ప్రేమించవలెననుటయే నాఆజ్ఞ. తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు. నేను మీకాజ్ఞాపించు వాటిని చేసిన యెడల మీరు నాస్నేహితులైయుందురు. (యోహాను 15:12-14).

మనకు రక్షకునిగా దేవుడు తన కుమారుని యిచ్చినా, యిది ప్రజలందరి కొరకు నుద్దేశించబడినా, అందరూ రక్షించబడుదురని అర్థంకాదు. ముందుగా ఆయన యందు విశ్వాస ముంచవలెను. యేసు

చెప్పెను - కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురు (యోహాను 8:24). అనగా ఆయనకు విధేయులమైతే మన పాపముల నుండి మనలను ఆయనే రక్షిస్తాడు. యేసు - మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు (యోహాను 14:15). ఒకడు ప్రభువును నమ్మక, లేదా ఆయన ఆజ్ఞలకు లోబడకయే ఆయనన్ను రక్షించుమని కోరగలడా ? అలా చేయలేదు కదా !

క్రీస్తు తన అపొస్తులులకు ఆజ్ఞాపించినది, సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి యనియు, నమ్మి 'బాప్తిస్మము' (పునర్జన్మ సంబంధమైన స్నానము - తీతు 3:5) పొందువాడు రక్షింపబడును, యిది నమ్మనివానికి శిక్ష విధింపబడుననునదియే (మార్కు 16:15,16). పేతురు, తదితర అపొస్తలులు యెరూషలేములో ఒక జన సమూహానికి క్రీస్తు దేవుని కుమారుడని, కాగా వారేమి చేయవలెనో వారి కర్ధమయ్యే రీతిగా సువార్త ప్రకటించిరి. పేతురు ఉద్ఘాటన - "మీరు మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొ.కా 2:38). ఇంకను రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చినట్లు అపొ.కా.2:47 లో చూస్తాం.

ఆయన యందు విశ్వాసముంచి విధేయులయిన వారందరికీ క్రీస్తు రక్షకుడైనాడు. "ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొంది వాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవుని చే పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-10). ఆలాగైతే యిది నమ్మక పాపంలో నిలిచి యున్న వారి (సం)గతేమిటి చనిపోయే ముందు దేవుని వైపుకు తిరగకపోతే నిత్యత్వం కోల్పోయిన

గదా. క్రీస్తు మాత్రమే మానవులకు రక్షకుడు, ఏకైక నిరీక్షణ అయినందున రక్షణపొందుటకు యిదిగాక మరో మార్గం లేదని అర్థమగుచున్నది.

> **"యేసు-నేనే మార్గమును, సత్యమును, జీవము; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకురాడు" (యోహాను 14:6).**

మీరు దేవుని యందు విశ్వసిస్తునారా ? మన పాపముల కొరకు యేసు క్రీస్తు మరణించెనని నమ్ముచున్నారా ? ఆయన యెడల విధేయత కలిగియున్నారా ? అలా వుండాలని మీ కోసం ప్రార్థిస్తున్నాం.

**ఎన్.ఆర్.తిరుగుళ్ల; చీపురువల్లి.**

## బైబిలు యొక్క మధ్య వచనము !

(The Central Verse of the Bible!)

| | | |
|---|---|---|
| బైబిలులో అతి చిన్న అధ్యాయము యేది ? | - | కీర్తనలు 117 |
| బైబిలులో అతి పెద్ద అధ్యాయము యేది ? | - | కీర్తనలు 119 |
| బైబిలులో మధ్య అధ్యాయము యేది ? | - | కీర్తనలు 118 |

**గమనిక** : 118వ కీర్తనకు ముందు బైబిలులో 594 అధ్యాయములున్నవి.
118వ కీర్తన తరువాత బైబిలులో 594 అధ్యాయములున్నవి.
ఈ సంఖ్యల మొత్తము 1188
బైబిలులో మధ్య నున్న వచనం యేది ? - కీర్తనలు 118 : 8
ఆ వచనం యేమి చెప్పుచున్నది ? "మనుష్యులను నమ్ముకొనుట కంటె యెహోవాను ఆశ్రయించుట మేలు" అని అది బోధించుచున్నది.

# క్రీస్తు విరోధి ఎవరు ?

యేసుక్రీస్తు భూసంబంధమైన రాజ్యమును స్థాపించుటకు తిరిగి వచ్చుచున్నాడని. అది శాంతికరమైన, భాగ్యవంతమైన, నీతిమంతమైన 1000 సం॥ల కాలమును అందించుననునది అని అంతమునందు జరుగు సంగతులను గూర్చి అనేకుల యొక్క ఆలోచనయై యున్నది. ఈ సిద్ధాంతము క్రీస్తు భూమిమీదకు వచ్చుటకు కొద్దిగా ముందు అతిక్రూరమైన "క్రీస్తువిరోధి" (Anti-Christ) రావలసిన అత్యావస్యకతను గురించి కూడా బోధించుచున్నది. అతడు పునరుద్ధరించబడిన రోమా చక్రవర్తిలాగ అనేక దేశాలను నడిపించు నాయకుడై ప్రపంచ ప్రజల యొక్క నాయకుడై ఉండునని పేర్కొందురు. ఒక గొప్ప రచయిత క్రీస్తు విరోధి వచ్చు రీతిని గూర్చి ఈ క్రింది విధముగా వివరించెను, "ఈ నియంత వచ్చు రీతి చరిత్ర పుటలలో అతి భయంకరమై యుండును. ఒక్క రాత్రిలోనే అతడు ప్రపంచమును తన మాటచే పాలించువాడగును. అతనిని ఈక్రింది విధముగా పేర్కొన వచ్చును. మానవాతీతమైన వ్యక్తి... అతడు ఆకర్షణీయమైన వ్యక్తిత్వము కలవాడు ఆకట్టుకొనువాడైయుండును, శక్తివం[తుడు] మైన వక్త అయివుండును"(Ha[l] Lindsey, The Late Great Plane[t] Earth).

క్రీస్తు విరోధిని గుర్తించుట ఎట్ల[నే] ప్రశ్నకు అనేకమంది రచయితల[ు] అనేకరకాల విభిన్నమైన సమాధా[న]ములను చెప్పిరి. ఇది గమనించద[గిన] ఆశ్చర్యకరమైన సంగతి. ప్రారంభమ[ు] నందలి కొందరు రచయితలు తిరి[గి] జన్మించు నీరోచక్రవర్తియై యుం[డి] వచ్చునని నమ్మిరి. మార్టిన్ లూథర్ క్రీస్[తు] విరోధి పోప్ అని తలంచెను. 19[వ] శతాబ్దంలో ఇంగ్లాండునందు క్రీస్[తు] విరోధి నెపోలియన్ అని అనేకుల[ు] నమ్మిరి, రెండవ ప్రపంచయుద్ధమునక[ు] ముందు క్రీస్తు విరోధి ముస్సోలిని లేద[ా] హిట్లర్ క్రీస్తు విరోధులు అవ్వగలర[ని] పేర్కొనిరి; తరువాత హెన్రీ కిసెంజ[ర్] క్రీస్తు విరోధి అయివుండ వచ్చున[ని] ఊహించిరి. కొంత కాలమునకు రీగ[న్] అని, తరువాత బుష్ అని తలంచిరి[.] ప్రస్తుతము లాడెన్ పై దృష్టి కేంద్రీకరించిరి.

ఇటువంటి గందరగోళ పరిస్థితులు ునలను "లేఖనములు క్రీస్తు విరోధిని ూర్చి వాస్తవమునకు ఏమి ెప్పుచున్నవి" అని ప్రశ్నించునట్లు ేయును. ఈక్రింది సంగతులు ుమనించుదము.

**క్రీస్తు విరోధి ఒక రకమైన వైఖరి ఒక రకమైన ులోచనలు గల ప్రవర్తన**

బైబిలు స్పష్టముగా తెలియజేయు ున్నది. క్రీస్తు విరోధి ఒకవ్యక్తి కాదు ాని క్రీస్తును మనుష్యులు వ్యతిరేకించు ట్లు చేయు ఒక రకమైన వైఖరి లేదా ులోచనలు గల ప్రవర్తన లేదా ోధనలు, యాంటీక్రిస్టన్ (Anti-Christus) అను గ్రీకు పదమునకు ుచ్చితముగా అర్ధము క్రీస్తును ్యతిరేకించువారు అని అర్ధము. 1యోహాను 4:3ను మనము ుదువుదము, "యేసుక్రీస్తు శరీర ారియైన వచ్చెనని, యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని ంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధ మైనది కాదు; దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు. క్రీస్తు విరోధి ఆత్మ వచ్చునని మీరు వినిన సంగతి ఇదే; యిదివరకే అది లోకములో ఉన్నది". దీనిని బట్టి క్రీస్తు విరోధి అనగా ఒక ఆత్మ లేదా ఒకరకమైన (బోధను బోధించువారు), వైఖరిని కలవారు. "తండ్రిని, కుమారుని ఒప్పుకొనని వీడే క్రీస్తు విరోధి" 1యోహాను 2:22 చెప్పుచున్నది గమనించండి. యోహాను ఖచ్చితముగా ఒక వ్యక్తిని (He is the Antichrist) గూర్చి చెప్పుటలేదు కాని వీడే క్రీస్తు విరోధి (He is Antichrist) అని స్పష్టముగా చెప్పుచున్నాడు. మరియు ఇటువంటి వైఖరిని క్రీస్తును వ్యతిరేకించు క్రియలను యోహాను తెలియజేయుచున్నాడు.

**2.క్రీస్తు విరోధి కొంతమంది వ్యక్తుల సమూహం కావచ్చును లేదా ఒకే వ్యక్తి కావచ్చును.**

క్రీస్తును వ్యతిరేకించు ఆత్మ ఒక ప్రదేశము లోపల లేదా సిద్ధాంత పరముగా ఒక వ్యక్తినందు సంభవించునదే. ఇది ప్రకటన గ్రంధము నందలి క్రూరమృగమును జాగ్రత్తగా గమనించి తెలియును. క్రూరమృగమును గూర్చిన యోహాను యొక్క వర్ణన సాతానుకు సంబంధించినది (ప్రకటన 13వ॥ అధ్యా॥). పాత నిబంధన ప్రవక్తయైన

దానియేలు వర్ణించిన 4 మృగముల వర్ణన నుండి తీసుకొనబడెను (దానియేలు 7వ॥అధ్యా॥). దానియేలు వివరించిన 4 మృగములు 4 ప్రపంచ సామ్రాజ్యములు, బబులోను సామ్రాజ్యము, గ్రీకు సామ్రాజ్యము, రోము సామ్ర్యాజ్యము. యోహాను వివరించిన మృగము. 4వ మృగమును గూర్చిన రచన, చరిత్ర అంతటిలో సంభవించిన (లేదా సంభవించు) దేవుడు తిరస్కరించిన మానవ ప్రభుత్వమును గూర్చిన కలియికను గూర్చి పేర్కొనుచున్నది. క్రీస్తును వ్యతిరేకించు ఆత్మ ఒక దేశము లేదా సిద్ధాంతముగా (రోమా సామ్రాజ్యము నందున్న రీతిగా) చొచ్చుకొని పోవును. ఆదేశము క్రీస్తు విరోధి అగును. అందునుబట్టి క్రీస్తు విరోధి క్రీస్తును వ్యతిరేకించు వ్యక్తి కావచ్చును లేదా వ్యక్తులయొక్క సమూహము కావచ్చును.

**3.క్రీస్తు విరోధి వర్తమాన భూత భవిష్యత్ కాలములయందు ఉండును.**

ప్రతీకాలము నందును ఆకాలము నకు చెందిన క్రీస్తు విరోధులు వున్నారు. బైబిలు ఈ వాస్తవమును గూర్చి స్పష్టముగా తెలియజేయుచున్నది. క్రీస్తు విరోధులు గతంలో వున్నారు. యోహాను దీనిని ఋజువు పరచుచుండెను. ఇప్పుడు వున్నారు, (1 యోహాను 2:18). 666 సంఖ్యకల క్రూరమృగము చరిత్ర అంతటిలోను వివిధ రూపాలలో అనగా క్రీస్తును వ్యతిరేకించిన వారిలో కనిపించెను. (ప్రకటన 13:18).

ఆశ్చర్యకరమైన సంగతి యేదనగా తప్పుడు బోధలు బోధించినట్లయిన మనమే క్రీస్తు విరోధులము కావచ్చునని తెలుసుకొనవలెను. తప్పుడు బోధలను బైబిలునందు లేని బోధనలను బోధించి ఆచరించుట ద్వారా క్రీస్తును మనమే వాస్తవమునకు వ్యతిరేకించుచున్నాము అందువలన మనమందరము దైవోక్తులనే బోధించునట్లు బోధించాలి (1పేతురు 4:11). ఇది దేవుని వాక్యము జాగ్రత్తగా మరియు స్పష్టముగా చదువునట్లు చేయుచున్నది. దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17).

—బాబీడోక్రీ

# బైబిల్ ప్రశ్నోత్తరి

1. ఏదెను తోటలో ప్రవహించు నదులు ఎన్ని ? అవి ఏవి ?
2. సితారను సానికను (పిల్లన గ్రోవిని) వాడుక చేయువారందరికి మూలపురుషుడు ఎవరు ?
3. మనిషి చెయ్యియంత చిన్న మేఘము సముద్రమునుండి పైకి ఎక్కుచున్నదనిన ప్రవక్త ఎవరు?
4. నోవహు చేసిన ఓడ ఏ కొండల మీద నిలిచెను ?
5. ఇస్కరియోతు యూదా యొక్క అపోస్తలత్వము అతని తరువాత ఎవరికి దక్కెను?
6. పౌలు ప్రసంగించుచుండగా, నిద్రాభారము వలన జోగి, మూడవ అంతస్తు కిటికీ నుండి క్రిందపడి చనిపోయి వ్యక్తి పేరు ఏమిటి ?
7. యేసు సిలువ మోయుచుండగా, ఆయనకు సహాయము చేయుటకు ఎవరిని బలవంతము చేసిరి ?
8. మోషే యొక్క తండ్రి పేరు ఏమిటి ?
9. గొలొతా అను మాటకు అర్థము ఏమిటి ?
10. యేసుక్రీస్తు మరణము పొంది, తిరిగిలేచిన తరువాత ఆయనను మొట్టమొదటిసారిగా చూచినది, మరియు ఆయనతో మాట్లాడినది ఎవరు ?
11. హేబెలునకు ప్రతిగా దేవుడు మరొక కుమారుని ఆదామునకు అనుగ్రహించెను అతని పేరు ఏమిటి ?
12. నోహు అను పేరునకు అర్థమేమి ?
13. ఏశావునకు ఎంతమంది భార్యలు, వారి పేర్లు ఏమిటి ?
14. నెఫీలులు అనగా ఏమిటి ?
15. బెయేర్షెబా అనగా ఏమిటి ?

## సమాధానములు :

1.నాలుగు అవి(i) పీషోను (ii) గీహోను (iii) హిద్దెకెలు (iv) యూఫ్రటీసు (ఆది.2:10-14). 2.యూబాలు(ఆది.కా.4:20). 3.ఏలీయా (I రాజులు 18:44). 4. అరారాతు కొండలు (ఆది.8:4). 5.మత్తీయ (అపో.కా.1:23-26). 6.ఐతుకు అను యౌవనస్థుడు (అపో.కా.20:9). 7.కురేనీయుడైన సీమోను (మత్తయి 27:32). 8. అమ్రాము (నిర్గమ 6:20). 9.కపాల స్థలము (మార్కు 15:22). 10.మగ్దలేనే మరియ (యోహాను 20:1-18). 11.షేతు (ఆది.4:25). 12.నెమ్మది (ఆది.5:29 ఫుట్‌నోట్‌లో చూడుము). 13.ముగ్గరు భార్యలు(ii) ఆదా(ii) అహోలీబామా(iii) బాశెమతు(ఆది.36:1-4). 14.బలాత్కారులు (ఆది6:4 ఫుట్‌నోట్‌లో చూడుము). 15.సాక్ష్యార్థమైన బావి (ఆది.21:31 ఫుట్‌నోట్‌లో చూడుము).

**రిక్కీ & సుదీప గూటం**

**సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు**

**50/-రూ॥లు చందా విధిగా పంపించవలయును.**

SATYA VANI, P.O.BOX-80,KAKINADA-533 001.

# సంక్షిప్త వార్తలు

2006 జూన్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు రిక్కీ గూటం దంపతులు గోవాలో పర్యటించిరి. అటు తరువాత కర్నాటకలో గదగ్ లోను హుబ్లీలోను యున్న సంఘాలను దర్శించి వారి మధ్య వాక్య పరిచర్య చేసిరి. గదగ్‌లో ఐజయా దంపతులు వారిని కర్నాటక రాష్ట్రములో పరిచయం చేసిరి.

జూన్ 11వ తేదీ ఆదివారం రిక్కీ గారు హుబ్లీ పట్టణంలో యున్న క్రీస్తు సంఘములో వాక్యపరిచర్య చేసిరి. అనేకులు తెలుగు వారు ఆ కూటమునకు హాజరైరి. సత్యవాణి T.V. పరిచర్య ద్వారా గొప్ప ఆత్మీయానందము ననుభవించుచున్నట్లు వారు తెలియజేసిరి. హుబ్లీలో సోదరులు D. జోయల్ గారు క్రీస్తు కొరకు పాటుపడుచున్నారు. హుబ్లీలో యున్న స్థానిక సంఘము ఆత్మీయముగా బలపడుచున్నారు. రిక్కీ దంపతులు హుబ్లీలో యున్న సంఘసభ్యులను వారి గృహాలలో దర్శించి ప్రోత్సహించిరి.

జూన్ 13వ తేదీ మంగళవారం రాజమండ్రి జయనగర్‌లో జరిగిన సువార్తికుల కూడికలో సోదరులు రిక్కీ గారు ప్రసంగించిరి. సోదరులు వి.సుదర్శనరావ్ గారు ఏర్పాటు చేసిన ఈ కూడికకు ఉభయగోదావరి జిల్లాల నుండి సువార్తకులు హాజరైరి.

జూన్ 16వ తేదీ శుక్రవారం జగ్గంపేట మండలం కృష్ణాపురంలో ఏర్పాటు చేయబడిన సువార్త కూటములో రిక్కీ గూటం గారు వాక్య పరిచర్య చేసిరి. అక్కడ దారా ప్రసాద్ గారు సువార్త పని చేయుచున్నారు.

జూన్ 26వ తేదీ సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం అండలూరు లో జరుగుచున్న సువార్త కూటములో రిక్కీ గూటం గారు వాక్య పరిచర్య చేసిరి. పాలకొల్లు నుండి సోదరులు జి.షద్రక్ గారు కూడా ఆ కూటములకు హాజరై సహకరించిరి. అండలూరులో యస్.శ్యాముసుందరరావ్ గారు సువార్త చాటుచున్నారు.జూన్ 30వ తేదీనాడు రిక్కీ దంపతులు ద్రాక్షారామ మండలం గంగవరంలో జరిగిన కూటములో వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు భాస్కరరావ్ గారు సువార్త చాటుచున్నారు. ఆ రోజు సాయంత్రం గొల్లప్రోలులో సోదరులు బండి మోషేగారు ఏర్పాటు చేసిన కూటములో వాక్యపరిచర్య చేసిరి.

సోదరులు జాషువా గూటం గారు మీ అందరి ప్రార్థన వలన దేవుని దయవలన ఆరోగ్యముగానున్నారు !

జన్మ పాపము కలదా ?

పసిపిల్లలకు బాప్తిస్మము అవుసరమా ?

అసలు బాప్తిస్మము ఎందుకు ?

ఈ ప్రశ్నలకు జవాబుగా

జూలై 29 శనివారం

తేజ ఛానల్‌లో ఉదయం 6:30 గంటలకు

సత్యవాణి కార్యక్రమాన్ని

చూడండి !

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2006-2008

To

From:

**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakina